www.manatelangana.news
మన తెలంగాణ

# జనధన్ ఖాతాదారులు అవగాహన పెంచుకోవాలి

## ▸▸ ఆర్‌బిఐ రీజినల్ డైరెక్టర్ చిన్మోయ్‌కుమార్ హితవు



మన తెలంగాణ/హస్తినాపురం : సామాజిక భద్రతా పథకాలు తదితర అన్ని జన్‌దన్ ఖాతాల రీ కెవైసి కోసం ఖాతాదారులందరికి గ్రామీణ ప్రాంతాలలో అవగాహన పెంచేందుకు ముమ్మర ప్రచారం కొనసాగిస్తున్నామని రంగారెడ్డి జిల్లా ఎల్‌డియం సుశీల్‌కుమార్ తెలిపారు. రంగారెడ్డి జిల్లాలోని సర్దార్‌నగర్, ఇన్‌ముల్‌నర్వ, కొడిచెర్ల మేకగూడ గ్రామ పంచాయతీయలల్లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తెలంగాణ గ్రామీణ బ్యాంకు, పంజాబ్ నేషనల్ బ్యాంక్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకుల అధ్వర్యాన 4 శిబిరాలు నిర్వహించామని చెప్పారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి సూచనల మేరకు ప్రత్యేకంగాప్రచార శిబిరాలు నిర్వహిస్తూ అన్ని రకాల ఖాతాదారులకు పూర్తి స్థాయి అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. శుక్రవారం నిర్వహించిన డిఎఫ్ఎస్ జన్ సురక్ష ప్రచార కార్యక్రమాలను ఆర్‌బిఐ రీజినల్ డైరెక్టర్ చిన్మోయ్‌కుమార్, జియం సుబ్రభట్, ఏజిఎం రెహమాన్‌మా శిబారాలను సందర్శించి సంతృప్తి వ్యక్తం చేసి పాల్గొన్న బ్యాంకు సీనియర్ అధికారులందరికి తగిన సలహాలు సూచనలు చెసినట్లు ఎల్‌డియం సుశీల్‌కుమార్ పేర్కొన్నారు.